ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్నీ

త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 24 : జిల్లాలో దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్నీ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్, నీటిపారుదల, రెవెన్యూ శాఖాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట పట్టణ ప్రాంతాల పరిధిలో 44,054 దరఖాస్తులు వచ్చాయని, జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 23,25 5 దరఖాస్తులు వచ్చాయన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 67,309 ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాల ను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకుంటూ పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. స్క్రుటిని నాలుగు దశల్లోపూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే నెంబర్ల వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం, మున్సిపాలిటీలలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జీపీఎస్ ద్వారా సదరు భూమి కోఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తూ అదే సమయంలో ఈభూములు నీటి వనరుల బఫర్‌జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్ పరిధిలో వస్తుందో లేదో చెక్ చేసి ధృవీకరించాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, డీపీవో రామ్మోహన్‌రావు, నీటి పారుదలశాఖ ఈఈ మురళి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులు, ఎంపీవోలు, మున్సిపాలిటీల టౌన్‌ప్లానింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు అండగా ఉంటాం : కలెక్టర్

కొల్లాపూర్, అక్టోబర్ 24: నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని ముంపు గ్రామాల ప్రజలు ఆధైర్య పడోద్దని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కొల్లాపూర్ మండలంలోని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్వాసిత గ్రామాలైన ఎర్రగట్టు బొల్లారం, వడ్డే గుడిసెలు, అంజనగిరి, బోడబండతండా, దూల్యానాయక్ తండాలను మంత్రి జూపల్లి కృష్ణారావు సూచనల మేరకు కలెక్టర్ సందర్శించారు. గ్రామస్తులతో కలసి ముంపు ప్రాంతాలను పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. మాజీ జెడ్పీటీసీ హన్మంత్ నాయక్ 125, 176 సర్వే నెంబర్ రైతులకు తగిన పరిహారం చెల్లించాలని కలెక్టర్‌ను కోరారు. ఎర్రగట్టు, బొల్లారం గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని రావడంతో ఫారెస్టు అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో యాదగిరి, తాసీల్దార్ విష్ణువర్ధన్ రావు, అధికారులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : నిర్వాసిత గ్రామాల్లో సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్ సంతోష్

మంత్రి జూపల్లిని కలిసిన రైతులు

నష్ట పరిహారం అందించాలి

అచ్చంపేటరూరల్, అక్టోబర్ 24 : మండలంలోని మన్నెవారిపల్లి నక్కల గండి ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధిత రైతులకు ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజీని వర్తింపజేసి పరిహారం అందించాలని మంత్రి జూపల్లి కృష్ణారావును గురువారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో రైతులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో భూములు కోల్పోయిన మర్లాపాడుతండా, కేవ్యాతండా, మన్నెవారిపల్లి గ్రామాల రైతులు, మాజీ ఎంపీపీ రామనాథం, మాజీ సర్పంచ్ భాస్కర్ నాయక్, నాయకులు దశరథం, రైతులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

నూతన ట్రాక్టర్‌కు పూజ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 24 : పట్టణాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన నూతన ట్రాక్టర్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడాతూ అచ్చంపేట పట్టణం కాంగ్రెస్ ప్రభుత్వంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో రెండు ట్రాక్టర్లకు పూజలు నిర్వహించి వాటి తాళం చెవిని మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులుకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత, కౌన్సిలర్లు మన్నుపటేల్, వెంకటేశ్, సోమ్లా నాయక్, బాలరాజు, నాయకులు మల్లేశ్, విష్ణువర్ధన్‌రెడ్డి, రామనాథం, రఘురాం పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

బల్మూరు, అక్టోబర్ 24 : మత్స్యకారులకు సంపదను పెంచడమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని గోదల్, బల్మూరు గ్రామాల్లో ఉన్న చెరువుల్లో చేప పిల్లలను వదిలారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 102 చెరువు, కుంటల్లో 6.50లక్షల చేప పిల్లలను వదినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏడీ రజనీ, నాయకులు వెంకట్‌రెడ్డి, కాశన్నయాదవ్, రాంప్రసాద్, జంగయ్య, శైలేశ్, నర్సింగ్‌రావు, ఆశోక్, వెంకటయ్య, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు, కధీర్, మహేశ్, ఫజీల్, కేశవులు, రాధాకృష్ణ, మశన్న, తిరుపతయ్య, అధికారులు రాఘవులు, లక్ష్మణ్, మత్స్యకారులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలి

- ఆర్డీటీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీటీ సంస్థ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి

అచ్చంపేటరూరల్, అక్టోబర్ 24: నల్లమలలోని రైతులు భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి సూచించారు. గురువారం పట్టణ శివారులోని ఓ రైతు వేదికలో బిందు సేద్యం పరికరాల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న, సన్న కారు రైతులు నీటి వినియోగాన్ని పంటలనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలని, అందుకు బిందుసేద్య తుంపర పరికరాలను వినియోగించాలని సూచించారు. తమ సంస్థ విద్య, వైద్యం, వ్యవసాయ విభాగాల్లో పలు సేవలను అందిస్తున్నదని పేర్కొన్నారు. అదేవిధంగా చెంచులతోపాటు పేద రైతులు అభివృద్ధి చెందడానికి చేయుతను అందిస్తున్నామన్నారు. తమ సంస్థ రాయితీపై సన్న, చిన్న కారు రైతులకు బిందు తుంపర స్పింక్లర్ పరికరాలను అందించడానికి ముందుకు వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎస్‌టీ సుధాకర్ రెడ్డి, సిబ్బంది ఎస్‌టీవోలు గువ్వన్ని నరేశ్ కుమార్, శ్రీనివాస్, హరినాథ్, ఆంజనేయులు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విద్యాశాఖపై మచ్చరాకుండా చూసుకోవాలి

డీఈవోకు వినతి ఇస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 24: నాగర్‌కర్నూల్ విద్యాశాఖపై మచ్చపడకుండా చూసుకోవాలని, జిల్లా విద్యాశాఖపై ఇటీవల సోషల్ మీడియా, వార్తా పత్రికల్లో వస్తున్న వార్తలు, అనధికారిక కార్యకలాపాల గురించి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) ఆధ్వర్యంలో డీఈవో గోవిందరాజులకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఇలాంటి కార్యకలాపాల వల్ల విద్యాశాఖ ప్రతిష్ట మసకబారుతుందని, అలా జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జరగబోయే నియామకాలు, ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలని కోరారు. ఉపాధ్యాయుల సర్దుబాటు, ఎన్నికల సంపాదిత సెలవులు, డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలు, బదిలీలు, ప్రమోషన్లలో జరిగిన సాంకేతిక తప్పిదాలు, మండల విద్యాధికారుల నియామక, ఇతర ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, కోశాధికారి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా బాధ్యులు శ్రీనివాస్‌రెడ్డి, విజయరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సూర్యనారాయణ, జగదీశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రావు, వెంకటేశ్, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

- హామీలు గాలికి వదిలారు
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాజిపేట, అక్టోబర్ 24 : మండల కేంద్రంలోని గొరిట పీఏసీసీఎస్ (సింగిల్‌విండో)లో నిధుల దుర్వినియోగంపై నిస్పాక్షికంగా విచారణ చేయాలని, విండోలో జరిగిన అవినీతికి బీఆర్ఎస్ పార్టీకి సంబంధం లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జోగుప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగిల్ విండోలో జరిగిన అవినీతిలో బీఆర్ఎస్ నాయకులకు సంబంధం ఉందని కాంగ్రెస్ ఆరోపనలను వారు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికి వదలేసిందని పేర్కొన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలన్నారు. ధాన్యం, పత్తి కొనుగోళ్లు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, నాయకులు వెంకటయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ

ఉప్పునుంతల, అక్టోబర్ 24: కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు అధిక సాంద్రత పత్తిసాగు యాజమాన్యంపై మండలంలోని కోరటికల్, తిప్పాపూర్, తాడూర్ గ్రామాలకు చెందిన రైతులకు గురువారం శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంట తీసుకునేందుకు అనువైన అధిక సాంద్రత పద్ధతి ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శైల, రాజశేఖర్, ఆదిశంకర్, రామకృష్ణ, రఘువరణ్ సింగ్, రాజేశ్, జ్ఞానేశ్వర్, హరీశ్, ఏవో రమేశ్, రైతులు పాల్గొన్నారు.

ఐదు రోజుల జైలు శిక్ష

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 24 : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తికి కల్వకుర్తి కోర్టు న్యాయమూర్తి కావ్య ఐదురోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి గురువారం తెలిపారు. కల్వకుర్తిలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా కల్వకుర్తి మండలం ఎల్లికట్టకు చెందిన షైక్ మాభాషా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడడంతో కేసు నమోదు చేసి గురువారం కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి రూ.500జరిమానా, మూడు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

విద్యుత్ సరఫరాపై అవగాహన

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 24 : మండల కేంద్రంలోని రైతువేదికలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వాటర్‌మెన్‌లు, ఎలక్ట్రికల్ సిబ్బందికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ శిక్షణ ఇచ్చారు. గురువారం నిర్వహించిన శిక్షణలో పలువిషయాలను వివరించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉండే మోటర్లు చెడిపోతే వాటిని ఏ విధంగా రిపేర్లు చేయాలి అవగాహన కల్పించారు.

సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం

సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 24 : సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కాలనీవాసులకు హామీ ఇచ్చారు. గురువారం పట్టణంలోని 2 వ వార్డు సాయినగర్‌లో ఆయన పర్యటించి అక్కడున్నటువంటి సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని, ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో సమస్యలు లేకుండా తీరుస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు నాయకులు బాలరాజు, లింగం, వెంకటేశ్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం పేదలపై భారం మోపింది

సమావేశంలో మాట్లాడుతున్న దేశ్యానాయక్

ఉప్పునుంతల, అక్టోబర్ 24 : బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు గడుస్తున్న బడా పెట్టుబడి దారులకు, కార్పొరేట్లకు రూ.లక్షల కోట్లు రాయితీలు ఇస్తూ పేద ప్రజలకు భారం మోపుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి దేశ్యానాయక్ అన్నారు. గురువారం మండలంలోని కంసానిపల్లిలో ఏర్పాటు చేసి సీపీఎం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదానీ, అంబానీ టాటాబీర్లా బడా పెట్టుబడి దారులకు ఇప్పటివరకు రూ.13లక్షల కోట్లు రాయితీ ఇచ్చారని పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో దేశంలో పేదప్రజలకు ఏ ఒక్క సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, శంకర్ నాయక్, రాములు, శివకుమార్, నాగరాజు, శ్రీరాములు, హుస్సేన్, మల్లయ్య, వెంకటయ్య, చంద్రయ్య, నాగయ్యగౌడ్, కిష్టయ్య పాల్గొన్నారు.

శ్రీశైలం డ్యాం 4 గేట్లతో నీటి విడుదల

శ్రీశైలం, అక్టోబర్ 24 : శ్రీశైల జలాశయానికి వరదనీటి ప్రవాహం కొనసాగుతుంది. గురువారం ఉదయం నుంచి డ్యాం నాలుగు గేట్లను తెరచి నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు గేట్ల ద్వార 41,590 క్యూసెక్కుల నీరు వస్తుండగా విద్యుదోత్పత్తి ద్వార 28,92, సుంకేశుల నుండి 1,18,776 క్యుసెక్కుల నీరు విడుదల కాగా సాయంత్రం వరకు రిజర్వాయర్‌కు 1,89,328 క్యుసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చి చేరింది. అదే విధంగా 4 గేట్లతో 1,12, 300 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుదోత్పత్తి కేంద్రం ద్వారా 31,27 ఎడమగట్టు విద్యుదోత్పత్తి కేంద్రం ద్వారా 36,600 క్యూసెక్కుల వరద నీటిని దిగువన ఉన్న సాగర్ రిజర్వాయర్‌కు విడుదల చేశారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు, నీటి నిల్వలు 215 టీఏంసీలు కాగ ప్రస్తుతం పూర్తిస్థాయిలో నీటి నిల్వలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

పూసల కులస్తులను ఆదుకోవాలి

వినతిపత్రాన్ని అందజేస్తున్న సభ్యులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 24 : సమాజంలో అత్యంత వెనుకబాటుకు గురైన పూసల కులస్తులకు ఆర్థిక రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని గురువారం జిల్లా కేంద్రంలో బీసీ వెల్ఫేర్ అధికారికి పూసల కులస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూసల సంఘం రాష్ట్ర నాయకుడు తన్నీరు నర్సింహా మాట్లాడుతూ పూసల కులస్తులు, ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా సమాజంలో వెనుకబడి సంచార జీవనం గడుపుతూ దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారన్నారు. వారిని అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన అవసరం ఎంత్తైనా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రామయ్య, మల్లయ్య, సుధాకర్, వీరముష్టి కులస్తులు పాల్గొన్నారు.

చర్మకారుల సమస్యలు పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 24: నాగర్‌కర్నూల్ జిల్లాలో చర్మకారుల సమస్యలను పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. చెప్పులు కుట్టే వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయాల రుణం అందించి వ్యాపారం చేసుకునేందుకు సహకరించాలని కోరారు. చర్మకారులు తయారు చేస్తున్న చెప్పులకు గిరాకీ లేకుండా పోయిందని, దీంతో వృత్తే కనుమరుగైందన్నారు. చర్మకారులు కుట్టే చెప్పులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు, అశోక్, బంతిని రాజు, సత్యనారాయణ, భాస్కర్ పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

కొల్లాపూర్, అక్టోబర్ 24 : కొల్లాపూర్ మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ డిమాండ్ చేస్తూ గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ రమ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాము, ప్రసాద్, భగవాన్, రఘు, లక్ష్మి, చంద్రకళ, చిరంజీవి, కురుమయ్య, చెన్నమ్మ, మల్లికార్జున్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

తల్లీకూతురు అదృశ్యం

తిమ్మాజిపేట, అక్టోబర్ 24 : మండలంలోని ఇప్పలపల్లికి చెందిన తల్లీకూతురు అదృశ్యమయ్యారు. ఎస్సై నరేందర్‌రెడ్డి కథనం మేరకు గ్రామానికి చెందిన మంగని స్వప్న ఈనెల 23న రాత్రి తన చిన్న కుమార్తె సంజనతో కలిసి అదృశ్యమైంది. రాత్రి భోజనం అనంతరం భర్త బయటకు వేళ్లగా ఇద్దరు కూతుళ్లు పడుకున్న తర్వత చిన్న కూతురితో ఆమె అదృశ్యమైందని తెలిపారు. భర్త నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కందికొండ గీత

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 24: ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కొందికొండ గీతను ఎన్నుకున్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభలు కొత్తగూడెం పట్టణంలో నిర్వహించగా నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కందికొండ గీతను రాష్ట్ర సహాయక కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ మహిళా హక్కులకోసం సమాజంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారంకోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈవో

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 24 : ఉపాధ్యాయులు సమయపాలనా పాటించి విధులకు హాజరుకావాలని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. గురువారం మండలంలోని సూరాపూర్, కొత్తకుంటపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేసి పలు రికార్డులు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రితీలో పాఠాలు బోధించాలన్నారు. ముఖ్యంగా పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పర్వతాలు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Bijinepally గ్రామానికి చెందిన Sunkari Naga Mallesh Goud S/o Gopal Goud, aged 39 years, Occ: Business, R/o H.No.6-11, Ayodyanagar colony, Bijinepally village and Mandal, Nagarkurnool Dist., Dist, **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇచ్చి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇచ్చి ఆస్తి విషయములో ఏవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇచ్చి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్తి వివరాలు: All that the part and parcel of house No.6-65, extent 146 sq. yards, RCC roof plinth area 864 sq. fts., situated at Bijinepally village, & mandal, Nagarkurnool Dist.

హద్దులు : East : 12 ft road, **West:** House of Kappeta Narayana Goud, **North:** 15 ft road, **South:** House of S. Bagavanthu Goud.

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

పాఠశాలకు నేరుగా బియ్యం సరఫరా చేయాలి

చారకొండ, అక్టోబర్ 24 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే సన్నబియ్యాన్ని ప్రతి పాఠశాలకు నేరుగా సరాఫరా చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం తాసీల్దార్ సునీతకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా గోదాం నుంచి నేరుగా ఇస్తుండగా, కల్వకుర్తి డివిజన్‌లో మాత్రం ఉపాధ్యాయులు వెళ్లి తీసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి, మండలాధ్యక్షుడు రాజుగౌడ్, జిల్లా బాధ్యులు మోతిరాం, సురేశ్, పాండయ్య, మండల బాధ్యుడు జగదీశ్వర్ తదితరులు ఉన్నారు.

తాసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సభ్యులు

నేడు డయల్ యువర్ డీఎం

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 24 : పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నస్తునట్లు డీఎం సుభాషిని ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు నిర్వహించే కార్యక్రమంలో 9959226292 నెంబర్‌కు ఫోన్ చేసి ప్రజలు, ప్రయాణికులు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

విద్యాకమిషన్ సభ్యుడికి సన్మానం

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 24 : తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేశ్‌ను బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు సింగం నాగేశ్‌గౌడ్ గురువారం సత్కరించారు. నల్లమల బిడ్డ వెంకటేశ్‌ను నియమించడం హర్షణీయమన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

కొల్లాపూర్, అక్టోబర్ 24 : ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం మండల కార్యదర్శి బాలపీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో జిల్లా పరిధిలో కొల్లాపూర్‌లోనే ఎక్కువ పంట నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలన్నారు. రైతు సంఘం, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నష్టపోయిన పంటలను పరిశీలించి తమ సంఘాల తరపున నివేదికను వ్యవసాయాధికారులకు అందించినట్లు తెలిపారు. సమావేశంలో రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

తిమ్మాజిపేట, అక్టోబర్ 24 : ఆయోడిన్ వారోత్సవాల్లో భాగంగా గరువారం మండల కేంద్రంలో బాలికలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. మండల కేంద్రంలో పీహెచ్‌సీ వైద్యులు కేజీబీవీ, బాలికల హాస్టల్, సీపీఎస్ పాఠశాలలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. హాస్టల్‌లో అయోడీన్ ఉప్పును వినియోగించాలని వైద్యాధికారి ఇస్మాయిల్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ బాలరాజు, సిబ్బంది మణికుమ